TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 43 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.06.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## ఇప్పట్లో 'స్థానికం' కష్టమే?




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికల నిర్వహణ కష్టమే. హైకోర్టు గడువు ముంచుకొస్తున్నా ఇంకా 25 రోజుల సమయమే ఉన్నా నోటిఫికేషన్ ఊసే లేదు. ఎన్నికల ప్రక్రియను ఆలోపు పూర్తిచేయడం అసాధ్యమే. న్యాయ నిపుణుల సలహాల పేరుతో 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌ను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం, పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లు ఇంకా గవర్నర్ కోర్టులో ఉండటం వల్ల రాష్ట్ర సర్కారు ముందుకెళ్లలేని పరిస్థితి. రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశం చుట్టూ రాజకీయాలు నడుస్తుండటం%శా% కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సకాలంలో యూరియా ఇవ్వకుండా రాజకీయం చేయడం%శా%దాని ప్రభావం క్షేత్రస్థాయిలో రేవంత్‌రెడ్డి సర్కారుపై కనిపిస్తుండటం.. అకాల వర్షాల నేపథ్యంలో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అపార నష్టం సంభవించడం..

వంటి పరిణామాల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలను మరికొంత కాలం సాగదీసే ఆలోచనలో రాష్ట్ర సర్కారు ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర సర్కారును ఆదేశించిన విషయం విదితమే. హైకోర్టు నుంచి మెట్టికాయలు పడకముందే%శా%ఓవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతుందని చెబుతూనే బీసీ ఆర్డినెన్స్, పంచాయతీరాజ్ యాక్టు-2018 చట్ట సవరణ బిల్లు పెండింగ్‌లో ఉండటం వల్ల ఎన్నికల నిర్వహణకు ఆంటకం కలుగుతుందనే బలమైన వాదనను హైకోర్టు ముందు వినిపించాలనే ఆలోచనలో రాష్ట్ర సర్కారు ఉంది. మరో రెండు, మూడు నెలల గడువు కోరే అవకాశమున్నట్టు కూడా ప్రచారం జరుగుతున్నది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తేలని నేపథ్యంలో అవసరమైతే మరికొంత కాలం ఎన్నికలకు వెళ్లకుండా ఆగుతామనే పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యలు దానికి మరింత బలం చేకూరుస్తున్నాయి. అవసరమైతే గవర్నర్‌ను మరోసారి సంప్రదించాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటూనే మరోవైపు బీసీలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బీజేపీ ఎత్తుగడను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది.

ఓవైపు వర్షాలు- మరోవైపు యూరియా

అకాల వర్షాలు, క్లౌడ్ బరెస్ట్‌లతో రాష్ట్ర ప్రజానీకం ఇంకా కోలుకోలేదు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రజానీకంపై తీవ్రంగా ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అపార పంట నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో అక్కడ ఎన్నికలపై ప్రజలు అంతగా ఆసక్తి చూపే పరిస్థితుల్లో లేరు. ఒకవేళ ఎన్నికలు నిర్వహించినా ప్రజల మూడ్ ప్రతికూలంగా ఉంటే తమకే ఇబ్బందికరమనే ఆలోచనలో అధికార పార్టీ ఉంది. మరోవైపు రాష్ట్రాన్ని యూరియా కొరత అట్టుడికిస్తున్నది. తమ పంటలను కాపాడుకునేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్క యూరియా బస్తా కోసం అన్నదాతలు రోజులతరబడి లైన్లలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు సకాలంలో యూరియాను సరఫరా చేయకుండా జాప్యం చేసిన విషయం విదితమే. ఇక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కారుపై దాని ప్రభావం పడింది. ఓవైపు వర్షాలతో పంటలు దెబ్బతినటం, మరో వైపు ఉన్న పంటల్ని కాపాడుకోవడంలో భాగంగా యూరియా కోసం పాట్లు పడటం వంటి సున్నిత అంశం రాజకీయంగా ఇబ్బందికరంగా మారే అవకాశముంది.

బందోబస్తు నిర్వహణ కష్టమే..

తెలంగాణలో ప్రతి సందర్భంలోనూ స్థానిక సంస్థల ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించడం ఆనవా యితీగా వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకమే. ప్రతి ఊర్లోనూ 90 శాతానికిపైగానే పోలింగ్ శాతం నమోదవుతుంది. మంచం మీద నుంచి కూడా లేవలేని స్థితిలో ఉన్నవారు, విదేశాలు, వేరే రాష్ట్రాలకు బతుకుదెరువు కోసం వెళ్లిన వారు మినహా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటారు. ఈ నేపథ్యంలో ప్రతి ఊర్లోనూ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటాయి. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల కంటే స్థానిక ఎన్నికల నిర్వహణ సమయంలోనే బందోబస్తు కత్తిమీద సాములా మారుతుంది. అందుకే ప్రతి జిల్లాలోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహి స్తున్నారు. అప్పుడు బందోబస్తు ప్రక్రియ చేపట్టడం కొంత సులువవుతుంది. ఇప్పుడున్న 25రోజుల వ్యవధిలో నోటిఫికేషన్ వేయడం..

## పాలన చేతకాని కాంగ్రెస్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో పెట్టామనీ, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ, గతంలో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలోనూ ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, తమకు పరిపాలన చేతకావడం లేదనీ, అన్ని కార్యక్రమాలను అమలు చేయలేమని నేరుగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో బాన్సువాడ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పలువురు బీఆర్ఎస్‌లో చేరాను ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన 21 నెలల్లోనే ప్రజల నుంచి సంపూర్ణ వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. హామీల వైఫల్యం, నమ్మకద్రోహం ఒక కారణమయితే, సీఎం రేవంత్ రెడ్డి మాటల తీరు, వ్యవహార శైలి మరో ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిక్షణం కేసీఆర్ పేరు తలుచుకుంటూ అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని నడపడం చేతగాకనే గత ప్రభుత్వం అప్పులు చేసిందని ఆ పార్టీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. గత ప్రభుత్వం కేవలం రూ. 2.80 లక్షల కోట్ల అప్పు మాత్రమే చేసిందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిపారు. అయితే, ఈ 21 నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ. 2.20 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందనీ, ఆ అప్పుతో ఏ ఒక్క సంక్షేమ పథకం లేదా అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. గత ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తే, ఈ ప్రభుత్వం నెలకు రూ. 20 వేల కోట్ల అప్పు చేస్తోందని ఆరోపించారు. యూరియా సంక్షోభంపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు దారితీస్తోందని చెప్పారు. పంటల కొనుగోళ్లకు, ఆ తర్వాత వాటికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగగొట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే యూరియా సరఫరా చేయడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలో జరిగిన ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందనీ, స్పీకర్ లేదా ఫిరాయిం పుదారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాబోయే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని చెప్పారు. ఈ ఎన్నికల్లో బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. గడువు లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్ హెచ్చరించారు. పోచారం ఎమ్మెల్యే పదవి కూడా పోయే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితం తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. . వీరిలో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కోటగిరి వల్లేపల్లి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బాన్సువాడ నార్ల రత్న కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బొట్టె గజేందర్, మాజీ సర్పంచులు పద్మ మొగులయ్య, బంజా గంగారాం, కురలేపు నగేష్, మాజీ కో-ఆప్షన్ హకీమ్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ వినాయక మండపానికి ప్రథమ బహుమతి



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 5 మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలోని ఫ్రెండ్స్ స్టార్ యువజన సంఘం ఏర్పాటు చేసిన ఉత్తమ వినాయక మండపానికి ప్రథమ బహుమతి లభించింది . ఈ విషయాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వరి పైరుతో ,మర్రి ఊడలతో ప్రకృతికి దగ్గరగా తయారు చేయడం వల్ల మాకు ప్రథమ బహుమతి లభించింది అని తెలిపారు. కాలుష్య నివారణకు అవగాహన కల్పిస్తూ మట్టి వినాయకుడు తో పాటు మొక్కలుకూడా అందచేస్తామని యువజన సంఘం సభ్యులు తెలిపారు

## ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశంలో ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లోని సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశ నిర్మాణంలో, విద్యావ్యవస్థలో అనేక మార్పులకు కారణమైన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవించుకోవడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, టీచర్లకు సకాలంలో జీతాలు రావడం లేదని వాపోయారు. రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులకు పెన్షన్ల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతిఒక్కరి ధర్మమని చెప్పారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని విద్యావ్యవస్థ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు. విశ్వవిద్యాలయాలకు వెయ్యి కోట్లు ఇస్తామని ప్రకటనలు గుప్పించడం కాదు, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని సూచించారు.

## జైనూర్ సంఘటన లో న్యాయంగా గెలిచిన పోరాటం

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఆదివాసి మహిళకు న్యాయం కొరకు సహకరించిన న్యాయవ్యవస్థ శాఖకు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ కు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ తరపున ధన్యవాదాలు ఆదిలాబాద్ జిల్లా జైనూర్లో జరిగిన సంఘటన యావత్ సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అమానుషమైన దాడి, ఆమెకు జరిగిన అన్యాయం సమాజంలో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఈ సంఘటనలో నిందితుడైన ఎస్.కె. మగ్దూంకు యావజ్జీవ కారాగార శిక్ష పడటం అనేది న్యాయ వ్యవస్థపై ప్రజలకు, ముఖ్యంగా ఆదివాసీ సమాజానికి ఉన్న నమ్మకాన్ని మరింత పెంచింది. ఈ కేసు విచారణ, తీర్పు కేవలం ఒక వ్యక్తికి శిక్ష విధించడం మాత్రమే కాదు, ఇది న్యాయం కోసం జరిగిన ఒక సామూహిక పోరాట విజయంగా నిలిచిపోయింది. ఈ కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ న్యాయవాది (పీపీ) రమణ రెడ్డి కృషి అభినందనీయం. ఆయన ఈ కేసును అన్ని కోణాల నుంచి విచారించి, న్యాయస్థానం ముందు బలమైన సాక్ష్యాలను, వాదనలను ప్రవేశపెట్టారు. కేసును పకడ్బందీగా ముందుకు తీసుకెళ్ళడంలో ఆయన చూపించిన నిబద్ధత వల్లే బాధితురాలికి న్యాయం లభించింది. ఈ విజయానికి గుర్తింపుగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) నాయకులు పీపీ రమణ రెడ్డి గారిని శాలువాతో సత్కరించడం, ఆయన కృషికి వారు ఇచ్చిన గౌరవం ఆకట్టుకుంటుంది. న్యాయ వ్యవస్థతో పాటు పోలీసుల పాత్ర కూడా ఈ కేసులో ప్రశంసనీయం. ఆసిఫాబాద్ డీఎస్పీ సైదయ్య, సీఐ, ఎస్సై మరియు ఇతర



ప్రభుత్వ న్యాయవాది రమణారెడ్డి సన్మానిస్తున్న ఆదివాసులు

పోలీసు సిబ్బంది ఈ కేసు విచారణలో చూపించిన సహకారం, నిందితుడిని సకాలంలో పట్టుకోవడంలో, సాక్ష్యాలను సేకరించడంలో వారు పోషించిన పాత్ర అద్భుతం. వారి సహకారం లేకుండా ఈ కేసులో ఇంత వేగంగా, పక్కాగా న్యాయం జరిగేది కాదు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఈ సందర్భంగా వారికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం, ప్రజల మన్ననలను పొందిన పోలీసుల చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ సంఘటన మొత్తం సమాజానికి ఒక గొప్ప సందేశాన్నిచ్చింది. అన్యాయం జరిగినప్పుడు సమాజం మొత్తం ఏకమై గొంతుక వినిపించినప్పుడే న్యాయం గెలుస్తుంది. ఈ కేసులో ఎస్.కె. మగ్దూంకు జీవిత ఖైదు శిక్ష పడటానికి కారణం కోర్టు విచారణతో పాటు, దోషులకు కఠిన శిక్ష పడాలని యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండించడం కూడా ఒక ప్రధాన కారణం. జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఈ కేసును క్షుణ్ణంగా విచారించి, పూర్తిస్థాయి పరిశీలన తర్వాత నిందితుడికి అత్యంత కఠినమైన శిక్షను విధించారు. ఈ శిక్ష ఆదివాసీలకు, మొత్తం సమాజానికి న్యాయ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచింది. ఇది కేవలం ఒక తీర్పు మాత్రమే కాదు, న్యాయం కోసం నిలబడిన ప్రతి ఒక్కరి గెలుపు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, న్యాయం గెలుస్తుందని ఈ తీర్పు ఒక స్పష్టమైన సందేశాన్ని పంపింది. న్యాయం గెలిచిన ఈ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుంది. సన్మాన కార్యక్రమంలో

గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాన అధ్యక్షులు వేట్టి మనోజ్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలాబాద్ గోడం రేణుక మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉయిక ఇంద్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు అత్రం గణపతి తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షులు ఆదిలాబాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో సర్వీసులు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. అన్ని మెట్రో స్టేషన్ల నుంచి శనివారం ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు మెట్రో రైలు సర్వీసులు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు. దీంతో నిమజ్జనాన్ని చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండనుంది. మెట్రో రైళ్ల సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

## హైదరాబాద్‌లో క్రిబిల్ సమావేశం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఐటీ డేటా ఇంజిన్, సెక్యూరిటీకి సంబంధించిన క్రిబిల్ సంస్థ యూజర్ గ్రూప్ తొలి సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. క్రిబిల్ భాగస్వామిగా సీక్వెన్స్.ఏఐ సంస్థ ఈ సమావేశానికి సమన్వయ కర్తగా వ్యవహరించింది. అబ్జర్వబిలిటీ, డేటా ఇంజినీరింగ్, స్ట్రీమింగ్ టెక్నాలజీ నిపుణులు సంబంధిత అంశాల్లో అభిప్రాయాలు, అనుభవాలను పంచుకున్నారు. క్రిబిల్ యూజర్ కమ్యూనిటీకి ఈ సమావేశం హైదరాబాద్‌లో ఓ బలమైన పునాది వేసింది. జెపి నెల్లూర్, యుఎస్ఎస్ ఉప్పులూరి, లగ్గాని శ్రీనివాస్ తదితరులు క్రిబిల్ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద ఇళ్లమంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన పార్లమెంట్ సభ్యులు నగేష్, శాసన సభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా,, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మెన్.



ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రులు ఇస్తున్న జిల్లా పాలనాధికారి ఎంపీ నగేష్ శాసనసభ్యులు పాయల్ శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎంపీ జి నగేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పి వి టి జి ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి జన్ మన్ యోజన (PM-JANMAN) కింద గిరిజనులకు (PVTGs) మంజూరైన ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపి , ఎంఎల్ఏ, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు గ్రామా కు పి వి టి జి లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా గిరిజనుల జీవిత స్థాయిని మెరుగుపర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జన్ మన్ యోజన కింద ఈ ఇళ్ల మంజూరుతో పలు కుటుంబాలు నివాస సమస్య నుండి ఉపశమనం పొందనున్నాయని అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గానికి చెందిన పి వి టి జి లబ్ధిదారులకు మొత్తం 359 ఇళ్ల మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడినవి.

## మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం విజయవంతం



రక్తదానం ఇస్తున్న యువకులు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఆదిలాబాద్ యువజనులు ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానా, పుత్లిబౌలి లో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మైనారిటీల సంక్షేమ అధికారి కలీం హాజరయ్యారు. ముందుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆవరణలో మొక్క నాటారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 140 యూనిట్ల రక్తం సేకరించడం జరిగిందనీ, . సేకరించిన రక్తం ప్రభుత్వ రక్త బ్యాంక్ (రిమ్స్, ఆదిలాబాద్) కు అందజేయడం జరుగుతుందనీ, తద్వారా అవసరమైన సమయం లో ప్రాణాలను రక్షించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ఫాత్ అహ్మద్ ఖాన్ కన్వీనర్‌గా, ఆమేర్ పటేల్ కో–కన్వీనర్‌గా నిర్వహించారు. అలాగే మక్దూమ్ సిద్దిఖీ, అబ్రార్ అహ్మద్, ఇర్షాద్ వారి మొత్తం బృందం నాయకత్వంలో చురుకైన పాత్ర పోషించారు.

## ఇంద్రవెల్లి మండలం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లమంజూరు పత్రాల కార్యక్రమం లో భాగంగా పీవీ టి జీ ఎంపి గేడెం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ మరియు ఎంపీ నగేష్ ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఈ సందర్భంగా ఇంద్రవెల్లి , సిరికొండ మండలాలు కలిపి 402 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా ఎంపి, ఎంఎల్ఏ, కలెక్టర్ మాట్లాడుతూ. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, ఆదిలాబాద్ జిల్లాలోని వెనుకబడిన గ (%ాఃు+%) లబ్ధిదారులకు నూటికి నూరు శాతం శాచురేషన్ మోడ్‌లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనాల్సిన పరిస్థితుల్లో స్వయం సహాయ సంఘాల (%ాఎ+ం%) ద్వారా బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టాలని, సూచించారు. ప్రతి మండలానికి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక అసిస్టెంట్ ఇంజనీర్ (%ూజు%) ను నియమించామని, వారు పర్యవేక్షణతో పాటు సాంకేతిక సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి అధికారులకు తగిన ఆదేశాలు ఇప్పటికే జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడి, స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .



హాజరైన మహిళలు

## లంబోదరుడి సేవలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి..

### పలు గణేష్ మండపాలని దర్శించుకుని ప్రత్యేక పూజలు.. పలు ప్రాంతాల్లో అన్నదానం, సాంస్కృతిక పోటీలను ప్రారంభించిన శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డి సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ లో రైతులు, డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడిని దర్శించుకుని పూజాది కార్యక్రమాల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల పక్షాన పోరాడుతూ, రైతుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న రైతుబిడ్డ శ్రీకాంత్ రెడ్డి రైతులు, డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం జిల్లా కేంద్రంలోని రామ్ నగర్, కెఆర్కె కాలనీ, కైలాష్ నగర్, దుర్గా నగర్ కాలనీల్లో ప్రతిష్టించిన పలు గణేష్ మండపాలను దర్శించుకుని గణనాథుడికి పూజలు నిర్వహించడం జరిగింది. అటు తన స్వగ్రామమైన మావల లో ప్రతిష్టించిన గణేష్ మండపాల్లో పూజాది కార్యక్రమాల్లో పాల్గొని, అనంతరం నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన వారికీ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తీరొక్క వంటకాలతో నిర్వహించిన ప్రసాదం పోటీల్లో గెలుపొందిన వారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా ఉండాలనే సదుద్దేశంతో ప్రారంభించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు అటు భక్తిభావంతో పాటు సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. సర్వ విఘ్నలను హరించే ఆ లంబోదరుడి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి, సుఖ సంతోషాలతో, పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. వినాయక నిమజ్జనాలు చేసేవేళ ప్రతీ ఒక్కరు భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఊరేగింపు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పాలాభిషేకం



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 5 ,మండలంలోని మొగిలిపేట గ్రామంలో బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు మన దేశ ప్రధాని నరేంద్రమోడీకి ,కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతరామన్,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లాపూర్ మండల శాఖ బీజేపీ అధ్యక్షులు గోపిడి .శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న జీఎస్టీ భారాన్ని భారీగా తగ్గించారన్నారు రైతులకు ఉపయోగపడే పనిముట్ల దగ్గరనుండి విద్యార్థులకు ఉపయోగపడే ప్రతి సామానుపై ప్రతిరోజు వినియోగించే నిత్యావసర సరుకుల పైన ఆరోగ్యానికి అవసరమైన ఔషధాలపైన మరియు భీమా వ్యవస్థలపైన ఇలా పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక ఉ పశమనాన్ని కలుగచేశారన్నారు .ఇట్టి కార్య క్రమంలో గ్రామ అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్, ఉపాధ్యక్షులు మోరపాక ధర్మరాజు, కానుగంటి గంగారెడ్డి, వనతడుపుల రమణాచారి, గోల్కొండ బాపూజీ,మాసుల రాకేష్,బర్రి భీమన్న,రానవేని లింబాద్రి, గోల్కొండ గంగాధర్, వంగ శ్రీనివాస్, న్యామతాబాద్ రాజ్ కుమార్, మోకు సంజీవ్,బంటు మారుతి, మేడి రవి, పీట్ల సాయిరాం,పుల్ల హరీష్,దుంపేట నర్సిరెడ్డి, గోల్కొండ లింగారెడ్డి, ఆర్మూర్ రమేష్,గంగవ్వ, శాంతక్క మరియు ముఖ్య కార్య కర్తలు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిరాలిగా శోభారాణి



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శోభారాణి

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 5: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నుండి కోజన్ కొత్తూరు మండల ప్రజా పరిషత్ స్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా.. ఎఫ్ ఎ సి విధులు నిర్వహిస్తున్న సిహెచ్.శోభారాణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైన సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు శోభారాణి కి శు భాకాంక్షలు తెలిపారు.

## ఆధ్యాత్మికతను జోడిస్తేనే జీవితానికి సార్థకత అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



బిల్లూరి అయ్యప్ప ఆలయంలో దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మనిషి జీవితంలో ఆధ్యాత్మికతను జోడిస్తేనే సార్థకత లభిస్తుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు ఆదిలాబాద్ లోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన ఓనమ్ వేడుకల కార్యక్రమంలో లిఎంపీ గోడం నగేష్ కలెక్టర్ రాజర్షి షా ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా అతిథులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు అతిథులను శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన హిందూ ధర్మం గొప్పదనం గురించి ప్రపంచ దేశాలు అధ్యయనం చేస్తున్నాయని అన్నారు. భారత దేశంలోనే గుళ్ళు గోపరాలు నిర్మించి, యాగాలు జరిగేవని, ప్రస్తుతం సౌదీ అరేబియాలో సైతం పెద్దపెద్ద ఆలయాలను నిర్మించి యాగాలు చేపట్టడం మన హిందూ ధర్మం చాటి చెప్పిన గొప్ప శాంతి మంత్రం అన్నారు. ఇతర దేశాలు సైతం మన అడుగు జడల్లో నడుస్తున్నారంటే మన సంస్కృతి సాంప్రదాయాలను ఎంత గొప్పయో అర్థం చేసుకోవచ్చన్నారు. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలని కోరిక మన దేశ గొప్పదనం అని అన్నారు.

## జి. ఎస్. టి తగ్గింపుతో పేదలకు తగ్గిన పన్నుల భారం

### ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే లు మహేశ్వర్ రెడ్డి, రామరావ్ పటేల్...... పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం పాటు పడుతుందీ



ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేలు

నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 5 అమృత్ తెలంగాణ భైంసా లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో వ్యవసాయ యంత్రాల పరికరాలు,విత్తనాలపై, ఇతర వస్తువులపై కేంద్రం 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం తో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడారు.జి. ఎస్. టి. సంస్కరణలతో రోజు వారి అవసరాలు, పేదలకు ఆరోగ్య పరంగా ఊరట లభించిందన్నారు. కేంద్రం రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విధంగా అనేక సంక్షేమ పథకాలు రూపొంది స్తుందన్నారు. పేద మధ్య తరగతి పిల్లలకు విద్యా పరంగా భారం పడకూడదన్న ఉద్దేశంతో విద్యా ఖర్చులు తగ్గేలా రూపకల్పన చేసిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్,బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, నాయకులు సోలంకి భీంరావ్, చిన్నారెడ్డి అప్పాల రాకేష్, భూమేష్, పండిత్ రావ్, కిష్టయ్య, చంద్రకాంత్ పటేల్,బద్దం గంగారెడ్డి,ఆయా మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గణేశ నిమజ్జన ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్‌జెండర్‌లు

జగిత్యాల .అమృత్ తెలంగాణ: జగిత్యాల జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనోత్సవం బందోబస్తు లో ట్రాన్స్‌జెండర్‌ల చే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టడం జరిగింది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ముఖ్యమైన ప్రజా సేవా కార్యక్రమ బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. గణేశ్ నిమజ్జన బందోబస్తులో ట్రాన్స్‌జెండర్‌లను భాగస్వామ్యం చేయడం వల్ల సమాజంలో ప్రతి వర్గానికీ గౌరవం, మర్యాద, సమానత్వం అందించే మంచి సందేశం వెళ్తుందని పేర్కొన్నారు. తమదైన జీవనశైలిలో ఉండే వీరికి సమాజంలో వివక్షను పోగొట్టడానికి ట్రాఫిక్ వీధుల్లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో 11 మంది ట్రాంజెండర్లు ట్రాఫిక్ విదులు నిర్వహించడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతల్లో ట్రాన్స్‌జెండర్‌లను చేర్చిన రెండవ జిల్లా జగిత్యాలగా నిలిచిందని అన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన.



పరిశీలిస్తున్న ఎస్ఐ, సిఐ అనిల్

మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 05 మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, శుక్రవారం వట్టి వాగులో పూడిక తీయడాన్ని, శనివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను మెట్ పల్లి సీఐ అనిల్, ఎస్ఐ కిరణ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. వాగులో 20 అడుగుల లోతు మట్టి తీసినట్లు, నిమజ్జన ప్రదేశాలలో 25 సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలని అల్లర్లకు పాల్పడితే కేసులు తప్పవని సూచించారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు..



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 5 కోరుట్ల రూరల్ అయిలాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను, శ్రీ సరస్వతీ శిశు మందిర్, అక్షర పాఠశాలల గురువులను శాలువాలతో సన్మానించారు. సమాజానికి మార్గదర్శకులు, దేశ భవిష్యత్తు నిర్మాణ శిల్పులు అని ఉపాధ్యాయులను కొనియాడారు.

# బీజేపీ నాయకుల పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 05 భారత ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినందుకు గాను, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు, బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణలు సాధారణ ప్రజలకు ప్రయోజనం కలిగించేలా చేపట్టడం సంతోషకరమని, పేదల, మధ్యతరగతి వారికి ఉపశమనం కలిగేలా ఈ సంస్కరణలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బుగ్గారంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

బుగ్గారం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 05 జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణతో పాటు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గురువును సన్మానించిన శిష్యులు

గురువు సహకారంతో ప్రభుత్వ ఉద్యోగలు.... శిష్యుల ఎదుగుదలను చూసి గురువు ఆనంద పరవశం...



పోలీసు శాఖలో శిష్యురాలు చైతన్య, భర్త భూమేశ్వర్ యాక్సిస్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్న దంపతులకు శాలువాలతో సన్మానించిన డాక్టర్ సాప పండరి



గురువును సన్మానించిన శిష్యులు



శిష్యుడు కానుగుల సందీప్ దంపతులకు శాలువాలతో సన్మానిస్తూ

నిజామాబాద్ జిల్లా నందిపేట సెప్టెంబర్ 5 అమృత్ తెలంగాణ నందిపేట్ మండల కేంద్రంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల నందు తెలుగు లెక్చరర్ గా గతంలో పని చేసిన డాక్టర్ సాప పండరికి తన శిష్యులైన కానుగుల చైతన్య, కానుగుల సందీప్ నందిపేట్ నుండి బైంసాకు విచ్చేసి,తన అభిమాన గురువుకు శాలువాతో సన్మానించారు. కానుల చైతన్య మాట్లాడుతూ సబ్జెక్టుతో పాటు, పట్టుదల గురించి, ఆసక్తి గల రంగంలో ఇప్పటి నుండే తర్ఫీదు పొందాలనే విషయాన్ని గుర్తుంచుకొని, పోలీసు శాఖలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సంపాదించి స్థిరపడ్డామని, భర్త భూమేశ్వర్ యాక్సిస్ బ్యాంకులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడని, మీరు బోధించిన విలువలతో కూడిన విద్యను మరువలేమని తెలుపగా, కానుగుల చైతన్యకు తన పోలీసు శాఖలో పదోన్నతి పొందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చైతన్య,భూమేశ్వర్ కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# అడుగడుగునా పోలీస్.

**గణపతి నిమర్జనోత్సవానికి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు.**
**బందోబస్తులో పాల్గొననున్న 600 మంది పోలీసు సిబ్బంది.**
**350 సీసీటీవీ కెమెరాలతో, డ్రోన్ కెమెరాతో నిఘా.**
**8 సెక్టర్లు,8 క్లస్టర్లు, 23 - పికెట్స్, రూఫ్ టాప్ బందోబస్తు, హైవే పెట్రోలింగ్ ప్రత్యేకం.**
**ఇద్దరు సీఐలు 15 మంది బృందంతో 2 స్ట్రైకింగ్ ఫోర్స్ లు**
**రెండు బృందాలుగా సివిల్ డ్రెస్ నందు పోలీసు సిబ్బంది.**
**ప్రజలకు అందుబాటులో పట్టణంలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు.**
**రెండు నిమజ్జన ప్రదేశాలలో బందోబస్తు ఏర్పాటు.**
**పోలీసు అధికారులు,క్లస్టర్, సెక్టార్ సిబ్బందితో సమావేశం సూచనలు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**





సీసీ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్న పోలీసులకు సూచనలు ఇస్తున్న జిల్లా పోలీస్ అధికారి అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఆదిలాబాద్ పట్టణం గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని నిమర్జన కార్యక్రమానికి సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి అప్రమత్తతో ఉంటూ పటిష్ట బందోబస్తు చర్యలను చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో 600 మంది పోలీసు సిబ్బందితో నిమర్జనోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా 350 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పట్టణంలో 8 క్లస్టర్లు ఎనిమిది సెక్టార్లుగా విభజించిన సిబ్బందిని అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో గణపతి ఉత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పట్టణంలో ముఖ్యమైన ప్రదేశాల నందు సమస్యాత్మక ప్రాంతాల నందు 23 పికెట్స్ ను ఏర్పాటు చేసి శాశ్వతంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా సిఐ స్థాయి అధికారిని ఏర్పాటు చేసి రెండు స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి 15 మంది పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క దారిలో సెక్టర్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షిస్తారన్నారు. ప్రధానమైన రోడ్ల నందు రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. పట్టణంలో 15 మంది కెమెరా సిబ్బందిలను ఏర్పాటు చేసి సమస్యల సృష్టించే వారిని వీడియోగ్రఫీ ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు, డ్రోన్ కెమెరాతో పట్టణంలోని పరిస్థితిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా రెండు బృందాల సిబ్బందిని మఫ్టీ లో ఉంచి ఆకతాయిల మరియు ప్రజలను రెచ్చగొట్టే వారి పై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పట్టణంలో విధులను నిర్వర్తిస్తుండన్నారు. ప్రజలు తెలియజేసినటువంటి సూచనలు పాటించాలని తెలిపారు. నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అనుమతి లేదని, కనులకు హాని చేసే లేజర్ లైట్లకు, పేపర్ సెల్ లో యంత్రాలకు అనుమతులు లేవని తెలిపారు. ఓపిక తో ఉంటూ ప్రజలతో ప్రశాంతంగా వ్యవహరిస్తూ ముందుకు సాగించాలని సూచించారు. పట్టణంలో 15 మంది సీఐలు, నలుగురు డిఎస్పీలో,ఇద్దరు అడిషనల్ ఎస్పీ లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ పర్యవేక్షిస్తూ బందోబస్తు కొనసాగించడం జరుగుతుందన్నారు. చివరి గణపతి నిమర్జనం పూర్తి అయ్యేంతవరకు జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతోనే వ్యవహరిస్తుందని శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సిబ్బందికి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ప్రజలకు సమాచారం తెలిపేందుకు రెండు కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి సమాచారం అందించబడుతుందన్నారు. అదేవిధంగా రెండు నిమర్జనం ప్రదేశాలు పెన్గంగా మరియు చాంద టి నందు మహిళా సిబ్బందితో కలిపి బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించమని సూచించారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రెండు వేల గణపతి విగ్రహాలను ప్రదర్శించినట్లు ఇప్పటివరకు దాదాపు జిల్లా వ్యాప్తంగా పదిహేను వందల గణపతుల నిమర్జనాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, రేపటి కి 450 గణపతి విగ్రహాల నిమర్జనం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు డిజె లు సీజ్ – ఇచ్చోడా సిఐ బండారి రాజు

**నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దం వచ్చేలా డీజే ల ఏర్పాటు.**
**నేరడిగోండా మండలం, వడూర్ గ్రామంలోని ఘటన.**
**సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారమే సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలి.**
**డీజే యజమానులు, ఆపరేటర్లపై 4 కేసులు నమోదు**






అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : సుప్రీంకోర్టు నియమ నిబంధనకు లోబడి సౌండ్ బాక్సను ఏర్పాటు చేయాలని అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. గురువారం నేరడిగొండ మండలం వడూరు గ్రామం నందు గణపతి మండపాల వద్ద నిబంధనలకు అధిక్రమించి ఏర్పాటు చేసిన నాలుగు డీజీలను స్వాధీనం చేసుకొని డీజే యజమానులపై, ఆపరేటర్ల పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా అధిక శబ్దం వచ్చే విధంగా డీజే లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణపతి మండపాల వద్ద ఎలాంటి డీజేలకు అనుమతి లేదని అతిక్రమించిన వారి పై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేరేడుగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే మండపానికి చెందిన రెండు గ్రూపుల గొడవను ఆపిన క్లస్టర్ అధికారి ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్

## గురువారం శివాజీ చౌక్ వద్ద జరిగిన ఘటన



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివాజీ చౌక్ నుండి ఠాకూర్ హొటల్ కు వెళ్లే దారి మధ్యలో ఒకే మండపానికి చెందిన వ్యక్తులు రెండు గ్రూపులుగా విడిపోయి, మద్యం మత్తులో గొడవ పడుతుండగా, శాంతిభద్రతలకు విఘతం కలుగకుండా గత రాత్రి విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ అధికారి ట్రాఫిక్ సిఐ ప్రణయ్ కుమార్ మరియు సెక్టర్ అధికారి నాగనాథ్ అక్కడికి చేరుకొని వారికి సర్ది చెప్పడం జరిగింది, అయినా వినక పోయేసరికి బలవంతంగా వారిని చదరగొట్టి పంపి వేయడం జరిగింది. ఈ ఘటనను కొందరు పోలీసులు కొట్టారని అసత్య ప్రచారం చేయడం జరుగుతుందని, నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. కావాలనే దుశప్రచారం చేసిన వారిపట్ల తగు చర్యలు తప్పవని తెలిపారు.

# గణేష్ శోభాయాత్ర కు విస్తృతమైన భద్రతా ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్న జిల్లా పోలీసు శాఖ

**నిమజ్జన శోభాయాత్ర వెళ్ళే మార్గాన్ని, బంగల్ పేట్ వద్ద ఉన్న నిమజ్జన ఘాట్ ను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ**
**180 సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం - నిమజ్జన యాత్రపై కట్టుదిట్టమైన నిఘా**
**నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కోసం 508 మంది పోలీసులతో కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు**
**ధార్మిక స్థలాల వద్ద పటిష్ట నిఘా - భద్రతా చర్యల్లో నిర్మల్ పోలీసుల అప్రమత్తం**
**నిమజ్జన శోభాయాత్ర మార్గంపై డేగ కన్ను - ప్రతి అడుగులోనూ పోలీసులు నిఘా**
**డీజేలు పరిమితికి లోబడి వినియోగించాలి - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**
**నిమజ్జన శోభాయాత్రలో శాంతి భద్రతలకే ప్రాధాన్యం - జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాలు**





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దీంట్లో భాగంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ నిమజ్జన ఏర్పాట్లను ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) లతో కలిసి పర్యవేక్షించారు.అలాగే నిమజ్జన ఘాట్ల వద్ద ఉన్న స్విమ్మర్లతో, క్రేన్ ఆపరేటర్లతో మాట్లాడారు. ఒక విగ్రహానికి పూజలు చేసి నిమజ్జనాన్ని స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద,నిమజ్జన ఘాట్‌ల వద్ద 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడం జరిగింది.ప్రతి కదలికపై డేగ కన్ను వేసి పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. మొత్తం 508 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయగా, ఇందులో జిల్లా ఎస్పీ తో పాటు, ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీలు,11 మంది ఇన్స్పెక్టర్లు,31 మంది ఎస్ఐ లు,106 మంది ఏ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్,323 మంది కానిస్టేబుల్స్,31 మంది మహిళా పోలీసులు ఉన్నారు. రూట్‌మ్యాప్ ప్రకారం ప్రతి మలుపు వద్ద అదనపు సిబ్బందిని నియమించారు. శోభాయాత్ర మార్గంలో ధార్మిక స్థలాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. డీజే సౌండ్ వ్యవహారంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు నియమ నిబంధనల ప్రకారమే వినియోగించుకోవాలని హెచ్చరించారు. ఆదేశాలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిమజ్జన శోభాయాత్రలో ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజలు పోలీసులు ఇచ్చిన సూచనలను పాటించి, శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలియజేశారు.

# మహిళలను వేధిస్తున్న 5 గురు ఆకతాయిల పై కేసులు.

**మహిళల సురక్షతే ప్రధాన లక్ష్యం.**
**మహిళలను వేధిస్తూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డ 5 గురు.**
**గణపతి నవరాత్రి ఉత్సవాలలో మహిళల భద్రత కై షీ టీం స్పెషల్ ఆపరేషన్.**
**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**
**ఆదిలాబాద్ షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ బి సుశీల**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

నిందితుల వివరాలు

1) మయూర్,
2) సిద్ధు.
3) కార్తీక్.
4) గణేష్
5) వినాయక్.



ఆదిలాబాద్ జిల్లాలో మహిళల రక్షణ భద్రత ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఆదిలాబాద్ షీ టీం బృందం అప్రమత్తతతో ఉంటూ విధులు నిర్వర్తిస్తుందని షీ టీం ఇన్చార్జ్ ఏఎస్ఐ బి సుశీల తెలియజేశారు. ముఖ్యంగా గణపతి నవరాత్రి ఉత్సవాలలో రాత్రి సమయాలలో మహిళల వేధింపులను నియంత్రించడానికి షీ టీం బృందాలు అందుబాటులో ఉంటూ ప్రజలలో మమేకమై తిరుగుతూ ఉంటారని ఈ సందర్భంలో గత రాత్రి ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో రాణి సతీష్ కాలనీ నందు గణపతి నవరాత్రి ఉత్సవాలను తిలకించడానికి వేలాదిమంది ప్రజలు రాగా అందులో ఐదుగురు ఆకతాయిలు మహిళలను వేధిస్తూ రెడ్ హ్యాండెడ్ గా సంఘటనా స్థలంలో పట్టుబడ్డారని తెలియజేశారు. నిందితులు ప్రజలలో కలిసి తిరుగుతూ మరియు ఒక స్థలంలో ఉండి మహిళలపై వేధింపులు, వికృత చేష్టలు చేస్తూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబట్టడం జరిగిందని తెలిపారు. ఇలాంటి వాటిని అడ్డుకోవడం కోసమే ప్రత్యేకంగా షీ టీం బృందం అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పట్టణంలో షీ టీం బృందం రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఉంటూ మహిళల భద్రతకై పాటుపడుతుందని తెలిపారు. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం నెంబర్ 8712659953 నెంబర్ కి సంప్రదించవచ్చని సూచించారు. ఆదిలాబాద్ షీ టీం అతివల రక్షణకై అహర్నిశలు పాటుపడుతుందని తెలిపారు. ఈ ఈ స్పెషల్ ఆపరేషన్ నందు షీ టీం బృంద సభ్యులు హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, సిబ్బంది మహేష్, రోహిణి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లబండిపై వినాయక నిమజ్జనం

రాయికల్ : అమృత్ తెలంగాణ: రాయికల్ పట్టణంలోని కేశవనగర్ కు చెందిన మహేంద్ర యువజన యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన ఉత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా ఎడ్లబండిపై వినాయకుడిని ఊరేగించడం జరిగింది. సంప్రదాయ పద్ధతుల్లో మహిళలు మంగళహారతులు పట్టి భక్తిశ్రద్ధలతో పాల్గొనగా, డప్పుల వాయిద్యాలు, జైజయధ్వానాలతో పట్టణ పురవీధులు మార్మోగిపోయాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఊరేగింపును మరింత వైభవంగా మార్చారు.చిన్నారులు, యువకులు ఉత్సాహంగా వినాయకుడి ఊరేగింపులో అడుగులు కలిపారు.

ఊరంతా పండుగ వాతావరణం నెలకొని భక్తి,ఆనందం నిండిన దృశ్యాలు కనిపించాయి. మట్టితో తయారైన వినాయక విగ్రహానికి నవరాత్రి రోజులలో ఘనంగా పూజలు జరిపి, పర్యావరణానికి హాని కలగకుండా, శబ్ద కాలుష్యం లేకుండా నిమజ్జనం నిర్వహించడం అందరిని ఆకట్టుకుంది. ఆధునికతలోనూ సంప్రదాయాన్ని కాపాడుతూ ఎడ్లబండిపై వినాయకుడిని నిమజ్జనం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. స్థానిక ప్రజలు ఈ తరహా పర్యావరణహిత నిమజ్జనాలు మరింత ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. మహేంద్ర యువజన యూత్ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డంపింగ్ యార్డ్ గా సిరిసిల్ల కొత్త బస్టాండ్

రాజన్న సిరిసిల్ల సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఖాళీగా ఉన్న స్థలంలో చెత్తాచెదారం, జంతువుల శవాలతో నిండి పోయిందని,పెద్ద ఎత్తున దుర్వాసన వెదజల్లుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. ప్రజలు బస్టాండ్లో నిలబడాలంటే వాసనకు నిలబడలేదు పరిస్థితి తలెత్తినది చెత్తాచెదారం వలన దోమలు ఈగలు పెద్ద ఎత్తున తయారై చుట్టుపక్కల నివసించే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. బస్టాండ్ ఖాళీ స్థలంలో అంత ఘోరంగా చెత్తాచెదారం చేస్తుంటే బస్ డిపో మేనేజర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

ఒకపక్క ప్రజలు విష జ్వరాలతో బాధపడుతుంటే పట్టణ నడిబొడ్డున ఇంత దారుణంగా ఉంటే ప్రజల ఆరోగ్యాల పరిస్థితి ఎలా బాగుపడుతుంది? ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే వెంటనే బస్ డిపో ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్వాధీనం చేసుకుని ఇతర ప్రజా అవసరాలకు ఉపయోగించాలని ఖాళీగా ఉంటే ఇదే రకంగా మొత్తం డంపింగ్ యార్డ్ గానే కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నక్క దేవదాసు పాల్గొన్నారు.

# తమన్నా తళుకు బెళుకులు.. చూస్తూ ఉండిపోవాల్సిందే..!



మిల్కీ బ్యూటీ తమన్నా బాలీవుడ్ మూవీ చంద్ స రోషన్ చెహ్రా సినిమాతో తెరంగేట్రం చేయగా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత రెండేళ్లు తమిళ సినిమాల్లో నటిస్తూ వచ్చిన అమ్మడు మళ్లీ హ్యాపీడేస్ తో తెలుగులో నటించింది. హ్యాపీడేస్ సూపర్ హిట్ అవడంతో తమన్నాకి టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పడింది. ఇక అక్కడ నుంచి ముందు యువ హీరోలతో నటించి ఆ తర్వాత స్టార్ ఛాన్సులు అందుకుంది అమ్మడు. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఇప్పటికీ యువ హీరోయిన్స్ కి పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తుంది తమన్నా. కేవలం హీరోయిన్ గానే కాదు అమ్మడు స్పెషల్ సాంగ్స్ కి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. హీరోయిన్స్ లో కొద్దోగొప్పో డ్యాన్స్ చేస్తూ అలరించే తమన్నాతో జోడీ కట్టేందుకు స్టార్స్ కూడా ఆసక్తి చూపించారు. స్టార్ హీరోలతోనే కాదు సీనియర్ స్టార్స్ తో కూడా తమన్నా జత కట్టింది. చిరంజీవి నాగార్జున వంటి స్టార్స్ తో కూడా తమన్నా నటించింది. ఇప్పటికీ ఓ పక్క సీనియర్ ఫస్ట్ బెస్ట్ ఆప్షన్ గా తమన్నా తన సత్తా చాటుతుంది. మరోపక్క యువ హీరోలతో కూడా కలిసి చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తుంది. తెలుగుతో పాటుగా తమిళ హిందీ పరిశ్రమల్లో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది.

# అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!

ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్‌మెంట్‌లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్‌మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్‌మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్‌గా, హెల్తీగా ఉండాలని డిసైడ్



అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

# హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ది పర్ఫెక్ట్ బోల్డ్ బ్యూటీ..!



శ్రీదేవి కూతురు జాన్వి కపూర్ బోల్డ్ ఇమేజ్ సంపాదించేందుకు బాగానే కష్టపడుతుంది. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే రెగ్యులర్ గా తన లేటెస్ట్ ఫోటో షూట్స్ తో తన మీద ఫోక మిస్ అవకుండా చేస్తుంది. అందుకే రోజు ఒక కొత్త అవతారంలో కనిపిస్తుంది. గ్లామర్ షోలో తనకంటూ ఒక ప్రత్యేక ఉందంటూ ఆమె చేస్తున్న స్కిన్ షో చూస్తేనే అర్థమవుతుంది. మడి కట్టుక్ కూర్చుంటే అవకాశాలు కష్టమే అందుకే గ్లామర్ గేట్లు పూర్తిగా ఎత్తేసి తన అందాలతో అలరించేస్తుంది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com